# అభినందనల వెల్లువ

◆ ఎమ్మెల్యే బండ్లకు శుభాకాంక్షలు ◆ శాలువా,గ జమాలతో ఘన సన్మానం ◆ పూలబొకేలం దజేసిఅభి నందనలు
◆ జములమ్మ ఆలయం వరకు పాదయాత్ర చేపట్టిన బిజ్వారం యువకుడు ◆ ఆలయాల్లో మొక్కులు చెల్లించుకొన్న నాయకులు


ఎమ్మెల్యే బండ్లను సన్మానిస్తున్న మార్లబీడు బీఆర్ఎస్ నాయకులు


బిజ్వారంలో పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజారెడ్డి


ఎమ్మెల్యే బండ్లకు పూలబొకే ఇస్తున్న మల్దకల్ మండల నాయకులు


క్యాంప్‌కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్లను సన్మానిస్తున్న నాయకులు


ఎమ్మెల్యే బండ్లను సన్మానిస్తున్న పట్టణ నాయకులు

గద్వాల, డిసెంబర్ 5: గద్వాల ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికైన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ప్రజలతోపాటు వివిధ కులసంఘాల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 24వ వార్డుకు చెందిన ఆరెకటిక సంఘం నాయకులు అభిలాశ్‌తోపాటు ఆ సంఘం నాయకులు బాలాజీ, సూర్యప్రకాశ్‌రావు, శంకర్, శ్రీకాంత్, ప్రీతం ఎమ్మెల్యేకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు 27వ వార్డు కౌన్సిలర్ మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మల్దకల్ మండల నాయకులు**

మల్దకల్, డిసెంబర్ 5: రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మంగళవారం ఆయా గ్రామాల బీఆర్ఎస్‌శ్రేణులు తరలివెళ్లి శుభాంకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల బొకేలు అందజేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మల్దకల్, బిజ్వారం, నాగర్‌దొడ్డి, తాటికుంట తదితర గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన మార్లబీడు నాయకులు**

ధరూరు, డిసెంబర్ 5: ఎమ్మెల్యేగా గెలుపొందిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మార్లబీడు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. సర్పంచ్ సుజాతాశ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనార్దన్‌రెడ్డి, శివారెడ్డి, నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జములమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

గద్వాల రూరల్, డిసెంబర్ 5: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రెండోసారి గెలిచి గద్వాల గడ్డపై గులాబీజెండా ఎగరవేసిన సందర్భంగా మంగళవారం గద్వాల పట్టణ పరిధిలోని 3వ వార్డు బీఆర్ఎస్ నాయకులు తెలుగు జయరాం దంపతులు జములమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 100 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగులుయాదవ్, వెంకటేశ్, నర్సింహులు, శివరాజు, శంకర్, ప్రవీణ్, నరేశ్, నవీన్, వీరేశ్, రంగ, చింటూ, పరశురాముడు పాల్గొన్నారు.

**బిజ్వారం యువకుడి పాదయాత్ర**

మల్దకల్, డిసెంబర్ 5: ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలవడంతో మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన జైభీమ్ కాలనీకి చెందిన యువకుడు చిన్న జమ్ములమ్మ ఆలయం వరకు పాదయాత్ర చేపట్టాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రాజారెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, ఉపసర్పంచ్ వెంకటన్న, బీఆర్ఎస్ నాయకులు, ఎల్లప్ప, తిమ్మప్ప, ఆశన్న, శ్రీనివాస్‌రెడ్డి, జహీర్, బీసన్న, రాముడు, నల్లన్న, కృపానందం, నరేశ్, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**గండి ఆంజనేయస్వామి ఆలయంలో..**

గట్టు, డిసెంబర్ 5: గద్వాల ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలిచినందుకు బీఆర్ఎస్ మండల యూత్ నాయకుడు గాజుల సంతోష్ స్థానిక గండిఆంజనేయస్వామి ఆలయంలో మొక్కు చెల్లించుకున్నాడు. గట్టు బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మండల కేంద్రంతోపాటు అన్ని పంచాయతీల్లో బీఆర్ఎస్‌ను ఓటర్లు ఆదరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతురెడ్డి, రామునాయుడు, బజారి, సుదర్శన్‌రెడ్డి, వీరారెడ్డి, భాస్కర్, రంగస్వామి, తిమ్మప్ప, నరేశ్, భాస్కర్, జయన్న, తిమ్మరాజు, భీమన్న తదితరులు పాల్గొన్నారు.


గండి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


జములమ్మ ఆలయంలో మొక్కు చెల్లించుకుంటున్న నాయకులు


IN THE COURT OF HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE CUM JUDICAL MAGISTRATE OF FIRST CLASS CUM SPL EXCISE COURT: MAHABUBNAGAR
OS No: 874 of 2023

**Between:**
Shareefa Sara and others ..**Plaintiffs**
And
To Whom so ever concerned .... **Defendant**

**NOTICE**

To,
To Whom so ever concerned
... **Defendant**

Take the notice that the Plaintiffs filed the above suit for declaration, declaring them as Legal heir and succession of deceased Late Syed Zakir Ali and the said suit is stands posted on 14/12/2023 before the above court, if anybody is having any objection or claims they may appear in person or through advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**"By the order of the Court"**
Mahabubnagar.
Date: 05-12-2023

**G. KARTHIK** B.Tech.,LL.B,
Advocate, H.No.7-4-5/2, Venkateshware colony
Mahabubnagar. Cell:9989629394

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.355 of 2022

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. ... **Disputant**
And
K. Sandeep and others ... **Opponents**

**NOTICE**

To
1) K. Sandeep, S/o K. Shyam Sunder, aged 34 years, Occ: Private Employee, R/o H.No.6-1-31, Hanmanpura, Mahabubnagar Town & Dist.
2) Syed Anwar Pasha, S/o Syed Ahmed, aged 52 years, Occ: Asst. Technical Officer, O/o Executive Engineer, RDS (Mahabubnagar Town, R/o H.No. 6-17, Vivekananda Colony, Jadcherla (V&M), Mahabubnagar Dist.
3) Mohd. Raheemuddin, S/o Mohd. Sharfuddin, aged 53 years, Occ: Attender, O/o Govt. Ploytechnic, College at Mahabubnagar town & Dist., R/o H.No.3-11-153/6/1, Veerannapet, Mahabubnagar Town & Dist.
4) B.Thirupathaiah, S/o B. Kurmaiah, aged 51 years, Occ: Fitter-III, O/o South Central Railway, Mahabubnagar Town & Dist., R/o H.No. South Central Railway, Quter No.701, Rajendra Nagar, Mahabubnagar Town & Dist.
...**Opponents No.1 to 4**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **23-12-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415


## ట్రాక్టర్ బోల్తా

గట్టు, డిసెంబర్ 5: గట్టు నుంచి మాచర్ల వైపు బియ్యం బస్తాల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ ఎల్లందొడ్డి రోడ్డు సమీపంలో కాజ్‌వే వద్ద మంగళవారం బోల్తాపడింది. ఈ ఘటనలో తృటిలో డ్రైవర్, ముగ్గురు రైతులు కర్ణాటక జిలెంగేరికి చెందిన భీమయ్య, శివప్ప, ఈరన్న, ఆంజనేయులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.

## ఎన్నికల సామగ్రికి పటిష్ట భద్రత

◆ కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, డిసెంబర్ 5: సాధారణ శాసనసభ ఎన్నికల లెక్కింపు సామగ్రికి పటిష్ట భద్రత కల్పించినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. మంగళవారం గోన్‌పాడ్ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ ముగిసిన అనంతరం గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రి, పీవో డైరీ, ఫారం–17సీ, మాక్‌పోల్ స్లిప్స్, వీవీప్యాట్స్‌స్లిప్‌లు, ఈవీఎం కవర్స్, స్క్రూట్నీ కవర్స్, టెండర్ బ్యాలెట్ పేపర్స్, ఈవీఎం బ్యాలెట్ పేపర్స్ ట్రంక్‌పెట్టెలో భద్రపరిచి స్ట్రాంగ్ గదికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు వేయించినట్లు చెప్పారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళ, ఎస్‌డీసీ సుబ్రహ్మణ్యం, తాసీల్దార్లు నరేందర్, సరితారాణి తదితరులు ఉన్నారు.

## పీజీ సీట్లకు ప్రవేశాలు

గద్వాల అర్బన్, డిసెంబర్ 5: జిల్లా కేంద్రంలోని స్థానిక పీజీ సెంటర్‌లో ఎంఏ తెలుగు, ఇంగ్లిష్, ఎమ్‌కాంమ్ కామర్స్, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్సులో మిగిలిన సీట్ల భర్తీ కోసం తక్షణ ప్రవేశాల కోసం సీపీజీఈటీ–2023 అర్హత సాధించినవారు, సంబంధిత సబ్జెక్ట్‌లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించినవారు ఈనెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

◆ డీఈవో సిరాజుద్దీన్

గద్వాలటౌన్, డిసెంబర్ 5: చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని డీఈవో సిరాజుద్దీన్ పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 67వ రాష్ట్రస్థాయి అండర్–17 క్రికెట్ పోటీలు జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. పోటీల ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించడంతో ఆరోగ్య వంతమైన జీవితం అలవడుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా తీసుకున్నప్పుడే రాణిస్తారని చెప్పారు. అనంతరం సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించేలా చూడాలన్నారు. వివిధ పోటీల్లో పాల్గొనడంతో పోటీతత్వం పెరుగుతుందన్నారు.

**పోటీల్లో పాల్గొన్న ఉమ్మడి జిల్లాలు**

జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం, సోమనాద్రి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పది ఉమ్మడి జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి. మొదటిరోజు నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలు పోటీ పడగా అదిలాబాద్ విజయం సాధించింది. అలాగే రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలు పోటీపడగా కరీంనగర్ విజయం సాధించింది. నల్గొండ, ఖమ్మం జిల్లాలు పోటీపడగా ఖమ్మం విజయం దక్కించుకుంది. హైదరాబాద్, వరంగల్ జట్లు పోటీపడగా వరంగల్ విజయం సాధించింది. కార్యక్రమంలో డీవైఎస్‌వో ఆనంద్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జితేందర్, పీఈటీలు కృష్ణ, నరేశ్‌బాబు, బీసన్న, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో బంగారు పతకాలు

మానవపాడు, డిసెంబర్ 5: కర్నూలులో ఈనెల 3న సౌత్ ఇండియా రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఏపీకి చెందిన విద్యార్థినులకు నిర్వహించిన మేయర్ కప్ కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు 3బంగారు పతకాలు సాధించారు. చాంపియన్‌షిప్ పోటీల్లో మానవపాడులోని కేజీబీవీకి చెందిన 15మంది విద్యార్థినులు పాల్గొనగా.. అండర్–14లో ఈరమ్మ, అక్షిత, సంధ్య స్వర్ణ, పతకాలు సాధించారు. ఏడుగురు వెండి పతకాలు సాధించగా.. మరో ఐదుగురు కాంస్య పథకాలు సాధించారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ అభినందించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**PLOT FOR SALE**
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**WANTED**
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794